

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 3 జూన్ 2025






## గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని గోవింద రాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమ వారం ఉదయం 07.02 - 07.20 గంటల మధ్య మిథునలగ్నంలో వైభవంగా ప్రారంభమ య్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మ రణ నడుమ గరుడ చిత్రంతో కూడిన ధ్వజపటా న్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీవారి ఆస్థానం ఘనంగా జరిగింది. అంతకు ముందు గోవిందరాజస్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివారదేవతలు బంగారు తిరుచ్చి పై నాలుగు మాడవీధుల్లో విహరించారు. ఈ ఊరేగింపు ద్వారా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తా రని ప్రతీతి. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ

మిగతా 8లో

## పాఠశాలల పునర్వ్యవస్థీకరణ అంతా

# గందరగోళం

**ప్రాథమిక పాఠశాలలు రద్దు చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల**

**గ్రామీణ విద్యార్థులకు విఘాతం**

**గ్రామీణ విద్యకు విఘాతం పేద విద్యార్థులకు హైస్కూల్ చదువులు దూరా భారం**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 1862 ప్రైమరీస్కూలు వుండగా, 6, 7వ తరగతికి 140 స్కూలు, 6 నుంచి 10వరకు 320స్కూలు ఉన్నాయి. జిల్లా మొత్తానికి 7450మంది టీచర్లు ఉన్నారు. విద్యసంస్కరణలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న

మిగతా 2లో

### ప్రతి ఒక్కరి జీవిత శ్రేయస్సుకు

## యోగాతోనే సమగ్ర మార్గం

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**యోగాంధ్ర కార్యక్రమంలో 2,300 మంది భాగస్వామ్యం**

**ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో భాగ స్వామ్యులు అవుతున్న యువత, మహిళలు**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరి జీవితంలో యోగా మన శారీరక, మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సుకు ఒక సమగ్ర మార్గం దీనివల్ల మన శరీరం, మన స్సును సమతుల్యం చేయడంలో అనేక ఆరోగ్యప్రయోజనాలను అందు తాయని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెనుమూరులోని స్థానిక పులిగుండు వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్ర మంలో భాగంగా జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంనకు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశా ల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతున్నద న్నారు. పర్యాటక ప్రాంతాలలో యోగపై అవగాహన కల్పించేందుకు ఇదివరకే పర్యాటక కేంద్రమైన కాణి పాకం దేవస్థానంను సమన్వయం చేసుకొని యోగాంధ్ర కార్యక్ర మాన్ని పెద్ద ఎత్తున నిర్వ హించామన్నారు. పులి గుండులో నేడు నిర్వ హిస్తున్న కార్యక్రమం లో 2,300 మంది దాకా భాగస్వాములై విజయవంతం చేయ డం జరిగిందన్నారు. ఇప్పటి వరకు సుమా రుగా రెండులక్షల యాభై వేల మంది యోగాంధ్రా-2025లో



మిగతా 8లో

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధశాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధి కారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్క రించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగు తుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన

మిగతా 2లో



## అర్జీల పరిష్కారానికి మానవతాదృక్పథంతో వ్యవహరించాలి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 299అర్జీలు**

**పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహ రించాలని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదే శించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లోకలెక్టరేట్ కార్యాలయంనకు మారు మూల ప్రాంతాల నుండి

మిగతా 2లో




## వైయస్సార్ పార్టీ నాయకులు ప్రణాళిక ప్రకారమే తిరుమలలో వరస సంఘటనలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుమలలో వరస ఘటనలు ప్రమాదవశాత్తో ఆకస్మికంగానో జరిగినవి కావని ముందస్తు ప్రణాళికతో కూడిన నేరపూరిత కుట్రలుతో అను మానాలున్నాయని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆరోపించారు. వీటిపై దర్యాప్తు జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మకర్తల మండలిని కోరారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ అధికారాన్ని కోల్పోయిన వైకాపా ఉద్దేశ పూర్వకంగా తితిదే ప్రతిష్ఠను, కూటమి ప్రభుత్వంపై మీడియాలో తప్పుడు వార్తలు ప్రచురిస్తోంది. అందులో భాగంగా తితిదే గోశాలలో వందల సంఖ్యలో ఆవులు చనిపోయాయంటూ కొన్ని వీడియోలు ప్రదర్శించారు. తిరుమలలో అన్యమత కార్య కలాపాలపై నిషేధం ఉన్నప్పటికీ, ఓ వ్యక్తి ప్రార్ధన చేస్తుండగా రికార్డ్ చేశారు. దాన్ని సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ చేశారు. ఇటీవల క్యూలైన్లలో ఓ భక్తుడు తితిదే బోర్డు ఛైర్మన్‌పై వ్యతిరేకంగా నినాదాలు చేసిన వీడియోను చిత్రీకరించారు. ఇవన్నీ ఉద్దేశ పూర్వకంగా జరిగినవే. ఈ కుట్రల్లో వైకాపా అగ్రనేతలు కూడా భాగ స్వాములన్న అను మానాలున్నాయి. రాజకీయ ప్రయోజనాలు కోసం ధార్మిక సంస్థ ప్రతిష్ఠను, ప్రజలు మనోభావాలను దెబ్బతీయడం, తద్వారా కూటమి ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు కుట్రపన్నడంపై దర్యాప్తు చేయాలని కుట్రదారులపై క్రిమినల్ కేసు పెట్టాలని ధర్మకర్తల మండలిని కోరారు.

## రాబోవు వర్షాకాలంలో వచ్చే సమస్యలపై సమావేశం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు, రాబోవు వర్షాకాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోవు వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడ కూడా మురికి నీరు ఉంచకుండా చూడాలని, వర్షాకాలంలో ప్రబలే అంటువ్యాధులుపై అవగాహన ఉంచి, నివారణ చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వానికి కట్టవలసిన ఈ–పేమెంట్లు సకాలంలో పూర్తి చేయవలసిందిగా యోగాంధ్రా కార్యక్రమం సర్వేలు త్వరగా పూర్తిచేసి జూన్ 21 లోపు (జాతీయ యోగ దినోత్సవం) గ్రామాలను సంసిద్ధం చేయాలని, జూన్ 5 2025 వనం–మనం పచ్చ తోరణం కార్యక్రమం సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో ఎస్.ఉమామహేశ్వర రావు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా పసుపులేటి బాధ్యతలు స్వీకరణ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా తిరుపతికి చెందిన డాక్టర్





పసుపులేటి హరిప్రసాద్ సోమవారం విజయవాడలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార మహొత్సవానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను విజయవాడ జనసేన తూర్పు ఇన్చార్జి అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డిలు పాల్గొని హరిప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల ఆశీస్సులతో ముందుకు వెళతానన్నారు. తనకు ఈ పదవి ఇచ్చిన పవన్‌కళ్యాణ్‌కు పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నానన్నారు. రాష్ట్రంలో అంతరించిపోతున్న హస్తకళలను ప్రోత్సహించడంతోపాటు కళాకారులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటానన్నారు. తాను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో 2008 నుంచి ప్రయాణం చేస్తున్నానని, తాను ఈపదవికి న్యాయం చేస్తానని డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు.

## రాబోవు విపత్తులపై ఆర్డీఓ సమీక్ష

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో ఉన్న వివిధ శాఖల అధికారులతో రాబోవు తుఫాన్‌ల, భారీ వర్షాల సమయంలో తీసుకు కావలసిన జాగ్రత్తల పై సోమ వారం సమిక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగా నే రుతు పవనాలు రావడంతో ఎండల తీవ్రత తగ్గడం జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో తుఫాను, సమయంలో ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, జరుగ కుండ చూసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల తహాసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ అంతా గందర గోళం



(మొదటిపేజీ తరువాయి)

జీఓలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను గందరగోళానికి గురిచేస్తోంది. అంతేకాకుండా పాఠశాలల విలీన ప్రక్రియలోను విద్యార్థులు ఇక్కట్లకు గురయ్యే ప్రమాదం ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పాఠశాలల పునర్వ్య వస్థీకరణ పేరుతో కొత్తగా 19, 20, 21జీవోలు తీసుకొచ్చింది. ఈ జీవోల కారణంగా తాజాగా ప్రాథమికోన్నత పాఠశాలలు రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కాకపోగా బలహీనపడే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత ప్రభుత్వం విద్యారంగాన్ని విధ్వంసం చేసిందని, విద్యారంగాన్ని గాడిలో పెడతామని గద్దె నెక్కిన కూటమి ప్రభుత్వం ప్రాథమిక విద్యారంగాన్ని మరింత గందరగోళంలోకి నెట్టేపరిస్థితులు తీసుకువస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి పాఠశాలల పునర్వ్యవస్థీకరణ కారణంగా ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా యూపీ స్కూళ్లు మూతపడనున్నాయి. ఇక పేదవిద్యార్థులకు హైస్కూల్ చదువులు దూరమయ్యే అవకాశం కన్పిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయాల కారణంగా పేద విద్యార్థులు హైస్కూల్ చదువు కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పాఠశాలలను అప్గ్రేడ్‌పేరుతో పేద విద్యార్థులు చదువులకు దూరం చేసే చర్యలు విరమించుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం కేవలం 3,4,5 తరగతులను మాత్రమే ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తే ఈ ప్రభుత్వం ఒకటి, రెండు తరగతులను కూడా విలీనం చేయడం విడ్డూరంగా ఉంది. మోడల్ ప్రాథమిక పాఠశాలల కోసం, ఫౌండేషన్ పాఠశాలలను నెలకొల్పడం సరికాదని వాపోతున్నారు. మోడల్ ప్రాథమిక పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్టు టీచర్లను నియమించడం అశాస్త్రీయంగా ఉంది. ఈప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ముఖ్యంగా 20మంది లోపు విద్యార్థులు ఉన్నప్పుడు




ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారుతున్నాయి. కాబట్టి విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో చదువుకునే అవకాశం కోసం తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలను కొనసాగించాలి. మైనారిటీ భాషల మాధ్యమాలను కూడా కొనసాగించాలి. మోడల్ ప్రాథమిక పాఠశాలలలో 120 మంది విద్యార్థులు దాటితే ఆరుగురు ఉపాధ్యాయులను నియమించాలి. ఉన్నత పాఠశాలలలో 1 నుంచి 5 తరగతులు విలీనం చేసే ప్రతిపాదనను విరమించుకోవాలని. హైస్కూళ్లలో 6 నుంచి 10వ తరగతులు మాత్రమే నిర్వహించాలి. ప్రాథమిక తరగతులను హైస్కూళ్ళలో ఉంచరాదు. ఇకపై ఈ పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలుగా కొనసాగుతాయని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

**గ్రామీణ విద్యార్థులకు విఘాతం...** పేద విద్యార్థులకు హైస్కూల్ చదువులు దూరాభారంచోట రెండవ సెక్షన్ ఏర్పాటు చేయాలి. క్లస్టర్ స్థాయిలో ఉపాధ్యాయులను మిగులు చూపించకుండా వారిని విద్యార్థుల సంఖ్యను బట్టి ఆర్డర్లో పాఠశాలలకు కేటాయించాలి. పెరిగిన జనాభాకు అనుగుణంగా గ్రామస్థాయి, మునిసిపాలిటీ, కార్పొరేషన్, నూతనంగా వెలిసిన ఆవాసాలలో నూతనపాఠశాలలు ఏర్పాటు చేయాలి. అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ తెలుగులో సీనియారిటీ జాబితాలో చేర్చి ప్రమోషన్లు ఇవ్వాలి.

**ఉపాధ్యాయులు అసంతృప్తి...** ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ప్రాథమికొన్నత పాఠశాలలు రద్దు చేయడంతో 6,7,8 తరగతులను సమీప హైస్కూళ్లకు తరలిస్తుండంపై ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రక్రియ కారణంగా ఆ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు(స్కూల్ అసిస్టెంట్లు) వేరే చోటుకు బదిలీ కావాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. పాఠశాల పునర్ని ర్మాణం వల్ల ఉపాధ్యా పోస్టులకు కోత పడుతుంది. యూపీ స్కూళ్ల రద్దు ఉపాధ్యాయ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ–ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారానికి మానవతాదృక్పథంతో వ్యవహరించాలి

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిం చిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవర ణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, తాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండలస్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ –158, పంచాయతీ రాజ్ –23, వాటర్ రిసోర్సెస్ –2, పోలీస్ శాఖ – 15, సాంఘిక సంక్షేమ శాఖ–1, రూరల్ పావర్టీ –13, రూరల్ డెవలప్మెంట్ –2, సివిల్ సప్లై – 15, విద్యా శాఖ –4, ఎస్ఎస్ఎల్ఆర్ –16, ఏపీఎస్పిడిసిఎల్ –8, ఏపిఎస్డబ్ల్యుఆర్ఐఈఎస్–7, ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్–1, మునిసిపల్అడ్మినిస్ట్రేషన్–12, దేవాదాయశాఖ–2, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి–1, పబ్లిక్ హెల్త్–3, మెడికల్ ఎడ్యుకేషన్–1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ –3, జిఎస్ డబ్ల్యు ఎస్–2, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ –4, ఏపి స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ – 1, అటవీ శాఖ–2, ఏపి స్టేట్ ఇరిగేశన్–1, కార్మిక శాఖ –1, వికలాంగులువయో వృద్దుల శాఖ –1 వెరసి మొత్తం 299 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజల వద్దకే ఉచిత వైద్యం డాక్టర్ రష్మిత

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో తిమ్మయ్యపల్లి గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యమే ఉండటమే చంద్రబాబు నాయుడు ఆశయమని డాక్టర్ తెలిపారు. ప్రతి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రష్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు, తలనొప్పి, విరోచనాలు మొదలైన సమస్యలుంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ ఆశయమన్నారు. మంచానబారినపడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందం తో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర రష్మిత, శశికళ, శ్రీలక్ష్మి, శిల్పా, సరిత, సరళ, ఆశ, శివగామి, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.



## గురవయ్య మృతి పార్టీకి తీరని లోటు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం, ఇలగనూరు గ్రామం గురవయ్య భార్య గత ఆరు నెలలు క్రితం అనారోగ్యంతో చనిపోవడంతో గురవయ్య దిగులుతో మంచం పట్టడం జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం స్వగృహంలో తుది శ్వాస విడవడం జరిగింది. విషయం తెలుసుకున్న బృందమ్మ ఇలగనూరు గ్రామానికి చేరుకొని మృతిని భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యంతో ముందుకు సాగాలని కోరారు. గుర్రప్పనాయుడు కండ్రిగ దళిత వాడకు చెందిన రవిచంద్ర కుమార్తె జ్యోతి రెండు రోజులు క్రితం ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ మరణించడంతో వారి ఇంటికి వెళ్లి జ్యోతి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రావిళ్ళ మునిరాజా నాయుడు, గాలి మురళినాయుడు, రంగినేని చెంచయ్య నాయుడు, కామేష్ యాదవ్, సుసేఖర్ నాయుడు, పెళ్ళూరు రాజగోపాల్, రామయ్య, పెంచలయ్య, వెంకటయ్య, మురళి, భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాల కోసం సీపీఐ ధర్నా

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే రూ.5లక్షలు రుణం మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు చిత్తూరు అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ నగర కార్యదర్శి గోపినాథ్ నాయకత్వంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ధర్నాలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వేలాది మంది తల దాచుకోవడానికి గూడు లేక ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీలు బాడుగ ఇంట్లో నివసిస్తూ ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వమే మంజూరు చేసి, ఇంటి నిర్మాణం చేపట్టి నిరుపేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహసీల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి.సి. గోపీనాథ్, పార్టీ సీనియర్ నాయకులు కే. మణి, బి.కుమారి, కె.రమాదేవి, ఎం. విజయ్ కుమార్,లతా రెడ్డి, ఏ. కవిత, హెచ్. బాలాజీ రావు, పి.రఘు, టి.సి.మహేష్,ఎస్. రమేష్ బాబు, అర్జీదారులు, మహిళలు పాల్గొన్నారు.



## 19వ వార్డులో రేషన్ షాపు మంజూరు చేయాలని వినతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 19వ వార్డు ప్రజల సౌకర్యార్థం నూతన రేషన్‌షాపు మంజూరు చేయాలని కౌన్సిలర్ జిమ్ దాము ఆధ్వర్యంలో వార్డులోని ప్రజలు కలిసి కడ పీడీ వికాస్ మర్మత్ కు వినతిపత్రం అందజేశారు. 19వ వార్డు ప్రజలు, 21వ వార్డులో ఉన్న ప్రజల సౌకర్యార్థం రేషన్ షాపులో సరుకులు తీసుకోవాలి అంటే రేషన్ షాపు దూరంగా ఉండటం వలన వార్డు ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నరాని అదేవిధంగా, అక్కడ కార్డుల సంఖ్య కూడా అధికంగా ఉందని పీడీకి వివరించారు. రేషన్ షాప్ మంజూరుకు కృషి చేస్తామని వికాస్ మర్మత్ హామీ ఇచ్చినట్లు 19వ వార్డు కౌన్సిలర్ దాము ప్రజలు తెలిపారు.



## శ్రీనివాస మంగాపురంలో వాహనాలు తనిఖీ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురంలో డీఎస్పీ ప్రసాద్, సీఐ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు, ఎస్సై అనిత, ఏఎస్ఐ నాగమణి నేతృత్వంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులకు హెల్మెట్ వినియోగం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే లైసెన్స్‌లను తనిఖీ చేశారు. రహదారి భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.



## కూటమి ప్రభుత్వానికి ప్రజలు వెన్నుపోటు ఖాయం : ఎమ్మెల్సీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** వెన్నుపోటుకు బ్రాండ్ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. గూడూరులోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం (జూన్ 4వ తేది) రోజులు అయిన సందర్భంగా ప్రజలకు నయవంచనకు గుర్తుగా వెన్నుపోటు దినంగా నిరసనలు నిర్వహించనున్నట్లు మేరుగ పేర్కొన్నారు. నాడు మామ దివంగత మహా నాయకుడు నందమూరి తారక రామారావుకు వెన్నుపోటు పొడిచి పార్టీని హస్తగతం చేసుకుని ముఖ్యమంత్రిగా దొడ్డిదారిలో పాలించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడపడుచులకు రూ.1500లు, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, చిన్నారులకు విద్యాదీవెన, ఉచితగ్యాస్, రైతు బరోసా, 50 సంవత్స రాలకే పింఛన్ అంటూ గ్యాస్ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుకు ఇచ్చిన హామీలు అన్నీ గాలి మేడలు కట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసింది అంతా కేవలంప్రజలకు చేరువైన పథకాలను తొలగిస్తూ శునకానందం పొందుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు. ఇంటి వద్దకు వస్తున్న చౌక డిపో సరుకులు నేడు ఆ వాహనాలు తొలగించి ప్రజలు పడుతున్న ఇక్కట్లు చెప్పనలవి కాదన్నా రు. వైసిపికి మంచి పేరు వస్తుందని ఆ పథకానలు రద్దు చేయడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన హామీలు అమలు



చేయలేని చంద్రబాబు కొడుకు ఆనందం కోసం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ భయాందోళనలకు గురిచేసున్నారన్నారు. లేనివి ఉన్నట్లు ఆరోపణలు చేస్తూ వైసిపి నాయకులను జైలుకు పంపుతూ అభద్రతా బావం కల్పిస్తున్నారని ఇవి ఎన్నో రోజులు సాగవని రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి వెన్ను పోటు పొడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నా రు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న ప్రకృతి వనరుల దోపిడీపై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ప్రధానంగా గూడూరు నియోజకవర్గంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలపై నిజనిర్ధారణ కమిటీ వేయాలన్నారు. ఇసుక, గ్రావెల్ తవ్వకాల్లో జరగుతున్న అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కన్వీనర్ బొమిడి శ్రీనివాసులు, చిల్లకూరు, చిట్టమూరు, కోట, కన్వీనర్‌లు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సంపత్‌కుమార్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## కొత్త పుస్తకాలు పంపిణీకి సిద్ధం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలో ఉన్న ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రలో భాగంగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, బెల్టులు, డిక్షనరీలు సోమవారం నుంచి ప్రతి పాఠశాలకు పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రాజారాం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్‌లో విద్యార్థులకు బ్యాగులు, బూట్లు, బెల్టులు, యూనిఫాం క్లాత్, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు పిల్లలకు ఇవ్వనున్నారు.విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీలో భాగంగా 2025-2026 విద్యా సంవత్సరములో పాఠశాలలో పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు చేరవలసిన, అందవలసిన అన్ని రకాల వస్తువులను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు పోతగుంట చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 4 వైకాపా విముక్తి దినం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రినాయుడు తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ అవినీతి, దౌర్జన్యాలు, వ్యవస్థల దుర్వినియోగం, కుంభకోణాల వైకాపా పాలన నుండి ప్రజలు జూన్ 4న విముక్తి పొందారు. వైకాపా ప్రభుత్వ పాలనలో భరించలేక రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అఖండ, అపూర్వ మెజారిటీని కట్టబెట్టారు. రాష్ట్ర ప్రజలు తీసుకున్న ఒక గొప్ప చారిత్రాత్మక తీర్పును వక్రీకరిస్తూ, కూటమి ప్రభావం అందిస్తున్న ప్రజారంజక పాలనను చూసి ఓర్వలేకే వైకాపా జూన్ 4 వెన్నుపోటు దినంగా ప్రకటించి ప్రజా నిర్ణయాన్ని అపహాస్యం చేస్తుంది. ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టిన సిగ్గు లేక మళ్లీ ఏ ముఖాలతో వెన్నుపోటు దినమంటూ ప్రజల్లోకి వస్తున్నారు? వైకాపా నాయకులకు చిత్తశుద్ధి ఉంటే గోడ్డలిపోటు దినం, తల్లిని చెల్లిని గెంటేసిన దినం, అమ్మ పైన కేసు పెట్టిన దినం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు వెన్నుపోటు పొడిచి కేవలం బటన్ నొక్కుడు కార్యక్రమాలతో కాలయాపన చేసింది గత వైకాపా ప్రభుత్వమే. ప్రజలు ఎప్పుడైనా అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు రంగారెడ్డి, జయచంద్ర,చిట్టిబాబు యాదవ్, ఆనంద్ యాదవ్, ఏకాంబరం, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్పీని కలసిన ఎఫ్ఆర్‌టీఐ సభ్యులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ శాఖ, రాష్ట్ర శాఖ మరియు నేషనల్ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి చంద్ర మోహన్ సూచనల మేరకు జిల్లా ఎఫ్ఆర్‌టిఐ టీమ్, నేషనల్ జాయింట్ సెక్రటరీ కుప్పాల అజయ్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఎస్పి వి.హర్షవర్ధన్ రాజుని, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ కె.రవి మనోహరాచారిని కలిసి, ఎఫ్ఆర్‌టిఐ రిజిస్టర్డ్ శాఖలోని ముఖ్యమైన లోకాయుక్త, హ్యూమన్ రైట్స్, సమాచార హక్కు చట్టం గురించి, గవర్నమెంట్‌తో అనుసంధానంగా ప్రజల పక్షాన స్వచ్ఛందంగా చేపడుతున్న అవేర్నెస్ మీటింగ్స్, క్యాంప్స్, పలు కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్యంగా ఆర్‌టిఐ యాక్ట్ నిబంధనల ద్వారా ప్రజలు అడిగిన లీగల్ సమాచారాన్ని, పారదర్శకంగా డిపార్ట్మెంట్ లోని అందరు అధికారుల నుంచి సకాలంలో అందేలా చూడాలని ఫోరం ఫర్ ఆర్టీఐ ప్రతినిధులు కోరగా సమాచారాన్ని త్వరిత గతిన ప్రజలకు అందించే విధంగా జిల్లాలోని అర్బన్, రూరల్ పోలీసు శాఖ అధికారులు వ్యవహరిస్తారని ఎస్పీ, డీఎస్పీ తెలిపారు. ఎఫ్ఆర్‌టిఐ టీమ్, ప్రజలకు, ప్రభుత్వాలకు ఉపయోగపడే పలు చట్టాలతో కూడిన ఎఫ్ఆర్‌టిఐ క్యాలెండర్స్‌ను అధికారులకు అందించటం జరిగింది. దేశప్రతిష్టాత్మక పుణ్యక్షేత్రమైన తిరుపతిలో 7రోజుల గంగమ్మ జాతరలోనూ, భారత్, పాకిస్తాన్ యుద్ధసూచనల సంక్లిష్ట పరిస్థితుల్లోనూ, ప్రజలందరిలో సమైక్యత భావాన్ని నెలకొల్పి, తిరుపతిలో ఎస్పీ పర్యవేక్షణలో, పోలీస్ వారు శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం లేకుండా నిఘా చర్యలు చేపట్టినందుకు ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ, రాష్ట్ర, జిల్లా శాఖల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌టిఐ తిరుపతి జిల్లా స్పోక్స్‌పర్సన్ డాక్టర్ కరాటే చంద్ర శేఖర్, జనరల్ సెక్రటరీ వెంకట్, మహిళా అధ్యక్షులు సూర్య కుమారి, లీగల్ వింగ్ అధ్యక్షులు మహాలక్ష్మీ, ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ గుణ శేఖర్, వివిధ శాఖల నాయకత్వాలు నాగరాజు రాయల్, సుజాత, వేణు గోపాల్, దాము, వేణురాయల్, ప్రవీణ్ పాల్గొన్నారు.









# అమ్మవారి ఉత్సవంలో అపశృతి

- ఆరిమేను పాడు ముంగమూరి పరమేశ్వరీ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు
- అమ్మవారి ఊరేగింపులో భక్తులకు తగిలిన విద్యుత్ వైర్లు
- విద్యుదాఘాతంతో నలుగురికి తీవ్రగాయాలు
- వీరిలో పనబాక గౌరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం
- క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుటాహుటీనా నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు
- అమ్మవారి ఉత్సవ కమిటీకి సంబంధించి అధికారుల వద్ద నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా నిర్వహించినట్లు సమాచారం



ఓజిలి, మేజర్న్యూస్: మండలంలోని ఆరిమేను పాడు గ్రామంలో శ్రీ ముంగమూరి పరమేశ్వరీ అమ్మవారి 10వ వార్షికోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. అమ్మవారి ఊరేగింపు సమయంలో 11 కేవి విద్యుత్ వైర్లు తగలడంతో ప్రమాదం జరిగింది. విద్యుత్ ఘాతానికి ఒకే కుటుంబానికి చెందిన పనబాక గౌరి, పనబాక నాగూరు, పనబాక బోసు, ఎత్తుగుంట రఘులకు గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాలు మేరకు నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాధితుల కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. అమ్మవారి ఉత్సవ కమిటీకి సంబంధించి అధికారుల వద్ద నుంచి ఎలాంటి అనుమతులు పొందుకోకుండా నిర్వహించినట్లు సమాచారం. నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందిన విమర్శలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం: ఎస్సై కె స్వప్న**

శ్రీ ముంగమూరి పరమేశ్వరీ అమ్మవారి 10వ వార్షికోత్సవ వేడుకల్లో జరిగిన అపశృతి ఈ ఘటన తెలియగానే హుటా హుటిన ఓజిలి ఎస్సై కె స్వప్న బయలుదేరి నెల్లూరులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఆస్పత్రి వారితో మెరుగైన చికిత్స అందించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఓజిలి పోలీసులు.

**-విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు:ఏఈ అద్దూరు అనిల్ కుమార్**

శ్రీ ముంగమూరి పరమేశ్వరీ అమ్మవారి 10వ వార్షికోత్సవ వేడుకల్లో జరిగిన అపశృతి ఘటనపై విద్యుత్ శాఖ నుండి అనుమతులు పొందారా లేదా అని కరెంట్ ఏఈ అద్దూరు అనిల్ కుమార్ ను వివరణ కోరగా ఓజిలి మండలం ఆరిమేను పాడు గ్రామంలో శ్రీ ముంగమూరి పరమేశ్వరీ అమ్మవారి 10వ వార్షికోత్సవ వేడుకలకు నిర్వహిస్తున్న నిర్వాహకులు మా విద్యుత్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదని, అలాగే తాత్కాలిక విద్యుత్ వాడుకొనుటకు మా వద్ద ఎటువంటి ఫీజులు కూడా చెల్లించలేదని అలాగే ఎలాంటి సమాచారం తమకు అందజేయలేదని ఆయన తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఉత్సవాలలో భాగంగా విద్యుత్ శాఖ వద్దనుండి పరిమిషన్ తీసుకోవాలని ఆయన కోరారు.



# క్షయ నివారణ ప్రోగ్రామ్ పోస్టర్స్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎస్ వేంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా టిబి పోస్టర్స్ పాంప్లెట్స్ ఆవిష్కరించారు కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, శుభం బన్సల్ జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ జిల్లా కుష్టు క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి తో కలసి ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్, ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపైన్ బ్యానర్స్, పోస్టర్స్ పాంప్లెట్స్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..టిబికి సంబంధించిన స్థిరమైన లక్ష్యాలను సాధించే ప్రయత్నాన్ని వేగవంతం చేయడానికి 33 రాష్ట్రాల/ కేంద్ర పాలిత ప్రాంతాలను గుర్తించ బడిన 347 ప్రాధాన్యతా జిల్లాలలో 100 రోజుల తీవ్ర తర మైన టిబి ముక్త అభియాన్ ను ప్రారంభించిందని తెలిపారు. ఇందులో ఎన్నికైన ప్రతినిధులు, మంత్రిత్వ శాఖలు, పాఠశాలలు, పంచాయతి రాజ్ సంస్థలు స్వయం సహాయక బృందాలు, అంగన్ వాడీలు, స్థానిక ప్రభుత్వేతర సంస్థల భాగస్వామ్యం తో జన భాగీదారి కార్యక్రమాలు అమలు చేయబడు తాయని తెలిపారు. అలాగే టిబి పై అవగాహన పెంచడానికి ముందస్తు ఆరోగ్యం కోరుకునే ప్రవర్తనను ప్రోత్సహించడానికి ఇది ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎ టి ఓ డాక్టర్ శ్రీనివాసుల రెడ్డితో బాటు డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఆనంద మూర్తి, టిబి సిబ్బంది పాల్గొన్నారు.



# టీటీడీకి రూ.10 లక్షల విరాళం

**తిరుమల, మేజర్న్యూస్:** విజయవాడకు చెందిన డాక్టర్ సాత్విక టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు సోమవారం 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీ అందజేశారు.

# జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్సుడ్ 2025 ఫలితాల్లో స్థానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు తమ ప్రతిభను చాటి మరోసారి ప్రభంజనం సృష్టించారని విద్యా సంస్థల డీజీఎం కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఓపెన్ క్యాటగిరి నుంచి తమ కళాశాల విద్యార్థి ఎం. భానుచరణ్ రెడ్డి 501 ర్యాంకు,అలాగే జనరల్ కేటగిరీకి సంబంధించి ఎకనామికలీ వీకర్ సెక్షన్ కేటగిరీలో నాలుగవ ర్యాంకు,డి.మణిదీప్ రెడ్డి 345,జి.హిమేష్ రాఘవ చంద్ర 468, అలాగే ఓబిసి ఎన్సీఎల్ కేటగిరీలో 61వ ర్యాంకు,ఎం.శశాంక్ రెడ్డి 618, అలాగే జనరల్ ఎకనామికలీ వీకర్ సెక్షన్ కేటగిరీలో 40వ ర్యాంకు సాధించి సంస్థకు గర్వకారణంగా నిలిచారని అన్నారు.తమ కళాశాల విజయ గణాంకాలను చూస్తే..2023-25 మధ్య ఓపెన్ కేటగిరీలో ఒక్క తిరుపతి నుంచి 100 లోపు ఒక్కరు,500 లోపు ముగ్గురు,1000 లోపు ఐదుగురు, 2000 లోపు పదిమంది,5000 లోపు 16 మంది,పదివేల లోపు 27 మంది, 15000 లోపు 30 మంది,30 వేల లోపు 54 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. ఇంతటి అపూర్వ ఘన విజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు నారాయణ విద్యాసంస్థల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ విజయోత్సవ కార్యక్రమంలో కోర్ డీన్ ఏ.శ్రీనివాసరావు,డీన్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ సురేష్,అధ్యాపకులు సీ. చిట్టిబాబు,విజయకుమార్, దుర్గాప్రసాద్,అభిషేక్,ఏజీఎం గోపితో పాటు అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# వెన్నుపోటు దినం కాదు గొడ్డలిపోటు దినం జరపాలి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్న్యూస్:** రాష్ట్రంలో ప్రజారంజకంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన చూసి ఓర్వలేక వైకాపా నాయకులు వెన్నుపోటు దినం అంటూ నాటకాలు ఆడు తున్నారని వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే గొడ్డలిపోటు దినం జరపాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 4న వైకాపా తలపెట్టిన వెన్నుపోటు దినం ప్రజా తీర్పును, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించడమేనన్నారు. వ్యవస్థలను నాశనం చేసి, దుర్మార్గాలు.. దౌర్జన్యాలతో సాగిన వైకాపా పాలన నుండి రాష్ట్ర ప్రజలు జూన్ 4వ తేదీన తమ అమూల్యమైన ప్రజా తీర్పుతో వైకాపా పాలన నుంచి విముక్తి పొందారని.. ఇది ప్రజలకు పండుగ రోజు అని.. వైకాపా విముక్తి దినాన్ని సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నాటి వైకాపా ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా వెన్నుపోటు పొడిచిందని, మద్యపాన నిషేధం పేరుతో నాటి జగన్ సర్కార్ కల్తీ మద్యంతో వేలాది మంది మహిళలకు పసుపు కుంకాలు దూరం చేసి వెన్నుపోటు పొడిచిన సంగతి రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్ర ప్రజలు నిజమైన సంక్షేమాన్ని, అభివృద్ధిని కళ్ళతో చూస్తున్నారన్నారు. ఏడాదిలోపే సగానికి పైగా హామీల అమలు చేశామని, మిగలిన హామీలను అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే దొంగ నాటకాలను ఇకనైనా కట్టిపెట్టాలన్నారు.



# మీ రాకతో బర్డ్‌కు పూర్వవైభవం

**-రిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ జె.ప్రకాష్ రెడ్డి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్ :** మీ రాకతో "బర్డ్స్" ఆసుపత్రికి పూర్వ వైభవం ఖచ్చితంగా వస్తుందని బర్డ్స్ ఆసుపత్రికి నూతన డైరెక్టర్ గా నియమితులై పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జగదీష్ కు స్థానిక బైరాగిపట్టెడ లోని"రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ సైన్సెస్"(రిమ్స్) కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జె.ప్రకాష్ రెడ్డి అన్నారు.ఈ మేరకు సోమవారం బర్డ్స్ ఆసుపత్రిలోని డైరెక్టర్ చాంబర్ నందు ప్రిన్సిపాల్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా,పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. మానవీయ విలువలు ఉన్నటువంటి మహోన్న వ్యక్తి డాక్టర్ జగదీష్ అని, మానవసేవే మాధవ సేవ అని భావించి..తన వృత్తిని పట్టుదల, నిబద్ధతతో నిర్వర్తించి బర్డ్స్ ఆసుపత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తారని తాను ఆకాంక్షిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డితో పాటు కళాశాలకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# చింతల చేను రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటు

**తిరుపతి క్రైమ్ మేజర్న్యూస్:** ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలను, అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు సీసీ కెమెరాలను అమర్చినట్లు ఈస్ట్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం చింతలచెను రోడ్డులో సోమవారం ఈస్ట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 4 హెచ్డీ సీసీ కెమెరాలను అమర్చారు. సందర్భంగా సి శ్రీనివాసులు మాట్లాడుతూ సీసీ కెమెరాలు 24 గంటల పాటు పని చేసేలా ఏర్పాటు చేశామన్నారు. దాంతో చాలావరకు నేరాలను నియంత్రించే అవకాశం ఉందని చెప్పారు. సీఐ తో పాటు ఈస్ట్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ అరుణ్ కుమార్ కూడా ఉన్నారు.



# మామిడి రైతులకు అండగా నిలవండి



**- గిట్టుబాటు ధరను కల్పించండి**
**- తోతాపురిని పరిశ్రమలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టండి**
**- అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మామిడి సీజన్ నేపథ్యంలో మామిడి రైతులకు అధికారులు అండగా నిలవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం ఓ ప్రకటనలో సూచించారు. అదే సమయంలో తోతాపూరి మామిడిని పరిశ్రమలు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకోవాలని ఆదేశించారు. ధరల పతనంతో మామిడి రైతులు దిగాలు అనే వార్త కథనం పై ఆయన స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మామిడి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు పార్లమెంటులో మామిడి బోర్డ్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మామిడి రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తుండడం అభినందనీయమన్నారు. మామిడి సీజన్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అంశం పై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఆ దిశగా.., దిశా నిర్దేశం కూడా చేసినట్లు ఆయన వివరించారు. అయితే సమీక్షా సమావేశాల సందర్భంగా తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి.., వాటిని తూచా తప్పకుండా అధికారులు అమలుపరచడం ద్వారా మామిడి రైతులకు మేలు చేసిన వారి మవుతామని అభిప్రాయపడ్డారు. అలా కాదని, అలసత్వం వహిస్తే సమస్య ఉత్పన్నమవుతుందనే విషయాన్ని జిల్లా యంత్రాంగం గ్రహించాలన్నారు. మామిడి రైతుల విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి, వారికి న్యాయం చేయాలని తెలియజేశారు. అప్పుడే ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరుతుందని , మామిడి రైతుల కష్టానికి ఫలితం దొరుకుతుందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.



## నగర పాలక కార్యాలయంలో వినతుల స్వీకరణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. నగరపాలక పరిధిలో పలువురు ప్రజలు తమ సమస్యలపై వినతులను కమిషనరుకు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీ ఆర్ఎస్ లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మా భూములను కబ్జా చేస్తున్నారు.. రక్షణ కల్పించండి

**- కొండే పల్లి గ్రామస్తుల వినతి**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన డికెటి పట్టా భూములను అదే గ్రామానికి చెందిన మాజీ సైనికుడు స్వామి వేల్ అతని భూమి సమీపంలో ఉన్న భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని గంగాధర నెల్లూరు మండలం కొండే పల్లి కి చెందిన.. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలో.. తమ గ్రామానికి చెందిన 50 మందికి పైగా వ్యక్తులకు.. డీకేటి పట్టా భూములు.. అందజేసిందని అయితే అదే ప్రాంతంలో.. ఆర్మీ ఉద్యోగికి సైతం.. 5 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు..ఈ నేపథ్యంలోనే.. తన భూమితో పాటు పక్క భూములు కూడా కబ్జా చేసేందుకు మాజీ సైనికుడు.. ప్రయత్నిస్తున్నారని.. దీనిపై ప్రశ్నిస్తే తమపై దాడులకు దిగుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు జిల్లా అధికారులు.. స్పందించి తమ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అందజేశారు.

## నాటు బాంబు పేలి వ్యక్తికి గాయాలు

**బంగారుపాలెం మేజర్‌న్యూస్:** బంగారుపాలెంలోని వెలుతురు చేను పంచాయతీ పులిమడుగు గ్రామానికి చెందిన ఎం వినాయక వయసు 35 సంవత్సరాలు తండ్రి( లేట్) బాలకృష్ణ ఇతను మామూలుగా అడవి పందులను వేటాడుతుంటాడు. ఫారెస్ట్ లోనికి వెళ్లి అడవి జంతువులను వేటాడే అలవాటులో భాగంగా, తమిళనాడు గుడియాత్తం దగ్గర గతంలో పందులను వేటాడే క్రమంలో అక్కడ పడి ఉన్న నాటు బాంబును తీసుకొచ్చి ఇంటి బయట ప్రాంతంలో మల్లె చెట్టు దగ్గర పెట్టగా, సోమవారం ఉదయం కుక్క ఆ బాంబు దగ్గరికి రాగా దానిని తరిమే సమయంలో వినాయకం అక్కడికి వెళ్ళగా ఆ బాంబు పేలడంతో కాలుకు బలమైన గాయాలు తగిలి నుజ్జునుజ్జు అయిపోవడం జరిగింది. ఈ సమాచారాన్ని వెలుతురుచేను పంచాయతీ విఆర్ఓ హేమచంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.





## మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు చెబుతున్న ప్రతి ఒక్క సమస్యలను వివరాలతో సహా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పంపించి త్వరగా పరిష్కరించమని ఆదేశించారు. బాధితులు చెబుతున్న మాటలలో వాస్తవికతను దృష్టి లో పెట్టుకుని సమస్యలను పరిష్కరించడంలో వేగం పెంచాలని అధికారులకు ఆదేశించారు బాధితులు మన వద్దకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఆసమస్యను మనం పరిష్కరిస్తే వాళ్ళకు కలిగే అనందం చెప్పలేనిదన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది... ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జవాబుదారీతనం కలిగి ఉండాలన్నారు. ప్రత్యేకించి వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని మరోసారి సిబ్బందికి అదేశించారు. అవకాశాన్ని బట్టి వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలను సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఆ ఫిర్యాదులను లిమీకోసం - ప్రజా సమస్య పరిష్కార వేదికలి ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., తెలిపారు ఆయా పోలీస్ స్టేషన్‌లో అధికారులు స్పందించని పక్షంలో... అలాంటి సిబ్బంది పై చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం 81 ఫిర్యాదులు వచ్చాయి వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కార మార్గం చూపవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐలు సాధిక్ ఆలీ ఎస్బి శహరి ప్రసాద్, కె. వి. ఎస్. నాయుడు, సుబ్బారామిరెడ్డి, మంజునాథ్రెడ్డి తిమ్మయ్య రాములు రామయ్య శేఖర్ బాబులు పాల్గొన్నారు.





## జేఈఈ అడ్వాన్స్‌2025 ఫలితాల్లో.. శ్రీ చైతన్య విజయదుందుభి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) విడుదల చేసిన ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఎప్పటిలాగే అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయిలో మంచి ర్యాంకులు కైవసం చేసుకుని విజయ దుందుభి మోగించారు. ఇందులో వివిధ విభాగాల నుంచి పి. సాయి ముఖేష్ 115వ ర్యాంకు,ఎం మునికృష్ణ 228వ ర్యాంకు, ఎస్. అశోక్ నాయక్ 542, ఎం.భరత్ 847, సి.సహస్ర 1202,బిఆర్. కులాయప్ప నాయక్ 1335, మోక్షిత్ శర్మ 1371, జ్ఞాన సాత్విక్ 1625, అమూల్య 1830, కె.అభిరాం సాయి 2017,గంగా మనోజ్ కుమార్ 2333, ఏ.మణి 2453, జ్ఞాన దీక్షిత 3450,ఎన్.భాను ప్రకాష్ 3992, కె.జీవన్ కుమార్ 4099,కె.కార్తికేయ 4696,ఎం కావ్య 4698, వరుణ్ తేజ్ 5161,ఎస్.హేమంత్ చౌదరి 5189, మనీష్ 5263 వంటి అత్యుత్తమ ర్యాంకులతో పాటు,అన్ని కేటగిరి నుంచి సుమారుగా 42 మంది వరకు విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐటి లలో సీట్లు పొందగలిగే ర్యాంకులు సాధించడం అభినందనీయం. ఇంతటి మంచి ఫలితాల సాధనలో ఉత్తమ అధ్యాపక బృందంతో పాటు



పటిష్ట విద్యా ప్రణాళికలు, పూర్తిస్థాయి ఐఐటి స్టడీ మెటీరియల్స్ ప్రధాన కారణమని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు సుష్మ శ్రీ,నాగేంద్ర అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్య నిర్వాహకులు ఏజీఎం బివి.ప్రసాద్, డీన్‌లు కే ఎల్ జి. ప్రసాద్, రామ్మోహన్ రావు, శ్రీనివాసరాజు లతోపాటు ప్రిన్సిపాల్లు పాల్గొని ర్యాంకర్లను అభినందించారు.

# మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేత

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని నాయనూరు పంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన సెల్వ రాజు అనారోగ్యంతో బాధపడుతూ కుప్పం పిఇఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా వైద్యులు సూచించారు. సమాచారం అందుకున్న కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ ఆసుపత్రికి చేరుకొని బాధితుల్ని



పరామర్శించడంతోపాటు బాధితున్ని తిరుపతి తీసుకెళ్లడానికి అంబులెన్స్ ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సెల్వ రాజు కుమారుడి చేతికి అందించి బరోసా ఇచ్చారు.

# ప్రత్యేక అలంకరణలోశ్రీ కొండమల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

# జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో కుప్పం విద్యార్థిని ప్రతిభ



**కుప్పం, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో గల ఎంపీసీ విభాగానికి చెందిన విద్యార్థిని వి.బి రోషిని ఆల్ ఇండియా లెవెల్ లో జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో 6,860 ర్యాంకు, ఈడబ్ల్యూఎస్‌లో 761వ ర్యాంకు సాధించాలని కుప్పం నారాయణ పాఠశాల స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో విద్యార్థినిని డీజీఎం కొండలరావు, ఏజీఎం ఫణి కుమార్, ఆర్ఐ ప్రసాద్, కాలేజీ ఏజిఎం బాలకృష్ణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరేష్, ఏ.డి ప్రదీప్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# బైరెడ్డిపల్లి ఎంపీడీఓ కార్యాలయ నూతన పరిపాలనాధికారిగా కె.ఆనందబాబు బాధ్యతల స్వీకరణ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని బైరెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారిగా కె.ఆనందబాబు పదోన్నతిలో నియమితులయ్యారు. ప్రస్తుతం పలమనేరు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలోని పి ఎల్ యు, సబ్ డివిజన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి రవికుమార్ నాయుడు ఉత్తర్వుల ద్వారా ఈ పదోన్నతి లభించింది. ఈ మేరకు ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీకి జాయినింగ్ రిపోర్టు అందజేసి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మండల పరిధిలో పరిపాలన వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయాన్ని పెంచి ప్రజా ప్రతినిధులు, సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు.

# వేషధారణ ధరించిన కళాకారులు అలరించిన అర్జున తపస్సు



**గుడిపాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో 196 కమతిమ్మపల్లి వద్ద,వెలసిన ద్రౌపతి ధర్మరాజుల సమేత గుడి వద్ద 18 రోజుల మహాభారత యజ్ఞనిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కళాకారుల చేత అర్జునుడు తపస్సుమాను నిర్వహించారు.. చుట్టుపక్కల గ్రామస్తులు ఆదిశంకలో పాల్గొని తపసమాను ఎక్కడాన్ని తిలకించారు. ఒక్కో మెట్టుకు తన గానామృతంతో పాఠకులను ఆశ్చర్యపరిచారు. అర్జునుడు తపసమాను ఎక్కేటప్పుడు సంతానం లేని వారికి సంతాన భాగ్యం కలుగుతుందని నమ్మకంతో భక్తిశ్రద్ధలతో తపస్సు ఘటాన్ని తిలకించారు. ఈ నాటక ప్రదర్శనను స్థానికులు తిలకించారు. కళాకారుల నృత్య ప్రదర్శన స్థానికులను కట్టిపడేసింది..

# విఎస్ఎస్ మాజీ అధ్యక్షులను పరామర్శించిన టిడిపి నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న వి ఎస్ ఎస్ మాజీ అధ్యక్షులు కన్నప్పను ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్ తదితరులు పరామర్శించారు. కంగుంది పంచాయతీ అంబాపురం గ్రామానికి చెందిన కన్నప్ప అనారోగ్యంతో శ్రీ ప్రియ నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్నారు. బాధితుని పరామర్శించిన నాయకులు ఆయనకు మనోధైర్యాన్ని కల్పిస్తూ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే ఆసుపత్రి ఖర్చులను సైతం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- తెలుగుదేశం పార్టీ యువనేత నాగమల్లి దుర్గాప్రసాద్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మాజీ కౌన్సిలర్ మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణం 23 వవార్డు పరిధిలో చౌక దుకాణం వద్ద ప్రజలకు బియ్యం, చక్కెరను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఎండీయూ వాహనాల ద్వారా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. అది ప్రజలకు మేలు చేయకపోగా కష్టాలను తెచ్చిపెట్టిందన్నారు. గత ప్రభుత్వం ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను ఇంటింటికి అందజేస్తామని చెప్పిందన్నారు. అయితే అది మాటలకే పరిమితం అయిందన్నారు. ఎండీయూ వాహనాలు వీధి చివరన పెట్టుకోవడంతో కార్డుదారులు అక్కడికి పరుగులు తీయాల్సి వచ్చేదని తెలిపారు. వేచి చూసి నిత్యావసర సరుకులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆ వాహనం ఎపుడు వస్తుందో తెలియని ప్రజలు తమ జీవనాధారం మానుకుని గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందనిచెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎండీయూ వాహనాలను రద్దు చేసి పాత రేషన్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. దీంతో ప్రజలు 1 నుంచి 15వ తేదీలోపు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8గంటల వరకు ఎపుడైనా బియ్యం తదితర వస్తువులను తీసుకునే వెసలుబాటు లభించిందన్నారు. ఇక దివ్యాంగులు, వృద్ధులకు 1 నుంచి 5వ తేదీలోపు మధ్యాహ్నం 12 నుంచి 4గంటల లోపు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అనంతరం ఆయన కార్డు దారులకు నిత్యావసర సరుకులను అందజేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఎన్. వినయ్ కుమార్, రేషన్ డీలర్, వార్డు ప్రజలుపాల్గొన్నారు.

# పి కొత్తకోటలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి సమన్వయకర్త డాక్టర్ కే మంజుల పర్యవేక్షణలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అవగాహన కార్యక్రమం పి కొత్తకోట గ్రామంలో నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యత గురించి, నాటి ఆధారంగా ఏరువులు వాడకం చేపట్టాలని తెలియజేశారు. ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ రాజం నాయక్ సంభాషిస్తూ మామిడి తెగులు యాజమాన్యంలో మెలుకువలు గురించి, కొబ్బరి, పూల తోటల్లో చేపట్టవలసిన పోషకాల యాజమాన్యం గురించి మామిడిలో ధర ఒడిదుడుకులు ఎదుర్కోవడానికి అంతర పంటలుగా పూల తోటలను ఉంచడం వలన నష్టాలను అధిగమించవచ్చని సూచించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వేరుశనగలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి, విత్తన శుద్ధి ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఏఓ మధురవాణి మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. కె వి కె పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ మాట్లాడుతూ పాడి యాజమాన్యంలో మెలుకుల గురించి, సమీకృత పాడి, గొర్రెలు, పెరటి కోళ్ల పెంచడంపై అవగాహన కల్పిస్తూ రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పి కొత్తకోట గ్రామ రైతులు, ఆర్‌యస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అర్బన్ ప్రాంతంలో 2 సెంట్లు ఇంటి స్థలాలు, రూరల్ ప్రాంతంలో 3 సెంట్లు ఇంటి స్థలాలు. ఇల్లు



నిర్మించుకోవడానికి 5 లక్షలు రూపాయలు రుణ సదుపాయం కల్పించాలని శ్రీకాళహస్తి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక్క సంవత్సరం పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని పేదలు ఇంటి స్థలాలు కోసం ఇల్లు నిర్మాణాల కోసం ఆర్టీవో ఆఫీసులు చుట్టూ ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నప్పటికీ ఎలాంటి సహనం లేకుండా అధికారులు ప్రవర్తిస్తున్నారని తెలియజేశారు. రెవెన్యూ అధికారులు ఇదేవిధంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున బాధితులతో కలిసి ధర్నాలు రాస్తారోకులు చేయడానికి కూడా వెనుకాడమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి. రూరల్ మండల కార్యదర్శి పెంచల శివకుమార్. ఏఐవైఎఫ్ తొండు మల్లికార్జున్. ప్రజానాట్యమండలి చారుశీల. ఏఐ ఎస్ఎఫ్ మునిచెందు. సిపిఐ నాయకులు. కార్యకర్తలు. లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హస్తకళ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రతసాద్‌కు శుభాకాంక్షలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** హస్తకళ నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్‌ను కలిసిన సులూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కట్ల కృష్ణారావు సోమవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వక కలిసి పుష్పగుచు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సూపర్ 6 పథకాలు అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నిక లలో ఇచ్చిన హామీలను పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చిన్నం పెంచలయ్య పేర్కొన్నారు.



సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారని ప్రభుత్వ వైఖరిని దుయ్యబ ట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తి వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి సుధాకర్ రెడ్డి సిపిఐ నాయకులు నాగేంద్ర ,పార్థసారథి, ఆనంద్, బాలు, టి రమణయ్య, చెంచమ్మ , అశోక్, వెంకట కృష్ణయ్య, ఓ కుమార్, లక్ష్మి లవకుశ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో బంగారు నగలు చోరీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్త బీడీ కాలనీకి చెందిన చంద్రమ్మ బాలాజీ గ్రీన్ సిటీ వద్ద నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో గుర్తుతెలియని దుండగుడు మోటార్ సైకిల్‌లో వచ్చి చంద్రమ్మ మెడలో ఉన్న సుమారు మూడు సవర్ల బంగారు సరుడు లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. చంద్రమ్మ పెద్ద ఎత్తున కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకుని ఆ వ్యక్తిని పట్టుకునేందుకు అప్పటికే పరారైనట్లు తెలిపారు. ఈ చోరీ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఇటీవల పట్టణంలో పట్టపగలే చోరీలు చోటుచేసుకుంటున్నాయి. తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకుని చోరీకి పాల్పడుతున్నారు. పట్టణంలోని 1వ వార్డులో ఉన్న మహాలక్ష్మీ నగర్‌లో ఐదు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఉండడానికి గుర్తించిన నలుగురు వ్యక్తులు మధ్యాహ్నం సమయంలో మోటార్ సైకిల్ లో హెల్మెట్ ధరించి వచ్చి ఇంటి తాళాలు పగలగొడుతుండడాన్ని స్థానికులు గుర్తించి కేకలు వేయడంతో అక్కడి నుంచి పరారయ్యారు. చోరీలకు అడ్డుకట్ట వేసేలా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వాహన చట్టాలపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణ ప్రజలు వాహన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి పట్టణం టూ టౌన్ సిఐ నాగార్జున రెడ్డి. సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. హెల్మెట్, సీట్ బెల్టు ధరించని వారిపైన వాహన చట్టాలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు. కేసులు నమోదు చేయడం జరిగింది. మద్యం తాగి వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను జప్తు చేయడం. కోర్టు ముందు హాజరపరచడం జరిగింది. గతంలో ఆన్లైన్ ద్వారా జరిమానా విధించినటువంటి వాహనదారులు మీసేవ సెంటర్లు ద్వారా కట్టవలెను అని తెలిపారు.



## యోగాంధ్ర -2025 యోగా పోటీలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గ్రామ స్థాయి పోటీలలో గెలుపొందిన 10 - 18 వయస్సు గల జూనియర్లకు మండల స్థాయిలో యోగా పోటీలు కార్వేటినగరం మండల కార్యాలయ ప్రాంగణంలో చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.

## వెన్నుపోటు దినం పోస్టర్ల ఆవిష్కరణ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం కేంద్రం పుంగనూరులో ఈనెల 4న వైకాపా ఆధ్వర్యంలో తలపెట్టిన వెన్నుపోటు దినం పోస్టర్లను సోమవారం చౌడేపల్లిలో ఆవిష్కరించారు. మండల వైసీపీ అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యేలు మాజీ మంత్రుల పైన అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని అలాంటి చర్యలకు పాల్పడరాదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించిందని అన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి, చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, కాటిపేరు రాజా సంగారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరమణ బాబు, షంషీర్, శంకరప్ప వెంకటరమణ, అల్తాఫ్, ఓబులేసు, సుబ్రమణ్యం వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పశువుల దానా పంపిణీ



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిచే స్థానిక పశువైద్యశాల వద్ద పశువుల దానాలు పంపిణీ చేశారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం దానాలు పంపిణీ చేస్తుందని రైతులు 50 శాతం సబ్సిడీతో 55 చెల్లించి దానాలు తీసుకుని వెళ్ళవచ్చును అన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పవన్ టీడీపీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్ర బాబు నాయుడు గిరిరాజు సుబ్రహ్మణ్యం రాజు సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలి

**- టీడీపీ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలో అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కడా పీడీ వికాస్ మర్మత్ ను కలిసి మండల పరిధిలోని పలు అంశాలను వివరించి, వినతిపత్రం సమర్పించారు. అర్హులందరికీ పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేసినట్లు ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, టీడీపీ నాయకులు,
యూనిట్ ఇన్చార్జ్, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగులో నామఫలకాలు ఏర్పాటు చేయండి

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల నామఫలకాలను తెలుగులో ఏర్పాటు చేయాలని కోరుతూ చిలేపల్లి మాజీ సర్పంచ్ శివశంకర్ కడా పీడి వికాస్ మరమ్మత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కడా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోట ఏర్పాటు చేస్తూ కార్యాలయాల సముదాయాన్ని సైతం నిర్మించిందన్నారు. అయితే ఆ కార్యాలయాల అధికారులు వాటి నామఫలకాలను ఆంగ్లంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రంలో అధికారిక భాష అయిన తెలుగును బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు రాష్ట్ర అధికార భాష అయినా తెలుగుకు ప్రాధాన్యతనిస్తూ, కార్యాలయాల నామ పలకాలను తెలుగులో ఏర్పాటు చేయాలని కోరారు.



# ప్రజలను మోసం చేసిన తెలుగుదేశం ప్రభుత్వాన్ని నిలదీస్తాం

**- వైకాపా తిరుపతి పార్లమెంట్ పరిశీలకులు మేడా రఘునాథ రెడ్డి**
**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి జిల్లా పార్లమెంట్ పరిశీలకుడు మేడా రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో మోస పూరిత వాగ్దానాలుతో ప్రజల్ని మభ్యపెట్టి గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజల్ని వెన్నుపోటు పొడిచిన టీడీపీ ప్రభుత్వ మోస పూరిత విధానానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ ప్రజలు తర పున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు "జూన్ 04 న – వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిసాస్తరన్నారు. బియ్యపు మధుసూ దన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికా రంలో వచ్చినప్పటి నుండి శ్రీకాళహస్తిలో వైఎస్ఆర్ సిపి నాయకు లను టార్గెట్ చేసుకొని కుట్రలు కుతంత్రాలు భయానక వాతావర ణాన్ని సృష్టించాలని చూస్తు న్నారన్నారు. జూన్ 4 వతేదీ జరిగే వెన్ను పోటు దినం విజయవంతం చేయాలని కోరారు.



నమ్మి ఓట్లు వేసిన ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వ విధి విధానాలను ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి ఆర్.డీ.ఓ కార్యాలయం వద్ద చేపట్టే నిరసన కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు హాజరై ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, బర్రి సుదర్శన్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూధన్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్,ఇంచార్జ్ కిషోర్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు గంగారి రమేష్, రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పగడాల రాజు, రేణిగుంట పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, తొట్టంబేడు మండల అధ్యక్షులు కోగిల సుబ్రమణ్యం, కోవి చంద్రయ్య నాయుడు,డిల్లీ బాబు, జనార్ధన్ యాదవ్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినంను జయప్రదం చేయండి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు, అన్యాయాలపై జూన్ 4న వైఎస్సార్సీపీ చేపట్టిన వెన్నుపోటు దినంను కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి లు అన్నారు. సోమవారం చిచ్చిలివారి పల్లిలో వైఎస్సార్సీపీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. వెన్నుపోటు దినం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని ఆరోపించారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు అధికారమిస్తే సంపద సృష్టించి అభివృద్ధి చేస్తానని చెప్పి, అధికారం కోసం వచ్చిన తర్వాత అభివృద్ధి చేసేందుకు డబ్బు లేదని చేతుల పైకి ఎత్తి వేయడం తగదన్నారు. ఈ నెల 4న పుంగనూరులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగే వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయశేఖర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, రాష్ట్ర ఐటీ వింగ్ కార్యదర్శి యుగంధర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కరీముల్లా, కోటా వెంకటరమణ, అల్లాబక్షు, శ్రీనాథ నాయుడు, ప్రేమానందం, వెంకటరత్నం, సురేంద్ర నాయుడు, సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, మంజూర్, గురు, నిజాముద్దీన్, హరి , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ను యోగాంధ్రగా మార్చేద్దాం రండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైసిపి ప్రభుత్వంలో అనునిత్యం భయంతో, ఒత్తిడితో నలిగిన రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను యోగాంధ్రగా మార్చేందుకు ప్రజలంతా ముందుకు రావాలని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం అయిన జూన్ 21 న సుమారు రెండు కోట్ల మంది యోగాసనాలు వేసేలా సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నెలరోజుల పాటు నిర్వహిస్తున్న యోగాంధ్ర యాప్‌లో తమ పేరు రిజిస్ట్రేషన్ చేసుకోమని స్థానిక ప్రజలను కలిసి, వారికి వివరిస్తున్న 18 వ వార్డు సచివాలయ పరిపాలనా కార్యదర్శి ఝాన్సీ తదితరులు. తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్న వారికి అటు మానసికంగా, ఇటు శారీరకంగా సాంత్వన చేకూర్చే యోగా సాధన అనేది ప్రతీ ఒక్కరి దినచర్యలో భాగం కావాలని పిలుపునిస్తూ, యోగాను సాధన చేయడం ద్వారా శక్తి, ఏకాగ్రత పెంచుకోచ్చని తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్న ప్రధాని మోదీ కోరిక మేరకు, మనందరిపై నమ్మకంతో చరిత్ర సృష్టించేలా యోగాడే నిర్వహిస్తామని నరేంద్ర మోడీకి మాట ఇచ్చిన చంద్రబాబు నాయుడుకి మనమంతా అండగా నిలబడి, జూన్ 21 నాడు విశాఖలో ప్రధాని పాల్గొనే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇంతకు ముందు గుజరాత్‌లో 1.53 లక్షల మందితో యోగా నిర్వహించిన రికార్డును తిరగరాసేలా యోగా డే రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొ నేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తిరు పతి పార్లమెంటు నాయకులు పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజక వర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దొరైరాజ్ రెడ్డి, మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి మండల నాయకుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన వెదురుకుప్పం మండలం పాత గుంట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం మేరకు వెదురుకుప్పం మండలం వేపెరి గ్రామానికి చెందిన ఎం గోపి (27)తమ స్వంత గ్రామం వేపెరి నుండి చవట గుంట గ్రామానికి సోమవారం సాయంత్రం బయలుదేరాడు. పనులు ముగించుకుని చవటకుంట గ్రామం నుండి తమ స్వంత గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా పాత గుంట సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొన్నట్లు అక్కడి స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గోపి అక్కడికక్కడే మృతి చెందాడు. గోపి పుట్టుకతోనే మూగ వ్యక్తి అని స్థానికులు తెలిపారు. జరిగిన సంఘటనపై స్థానికులు వెదురుకుప్పం పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు వివరించారు.



## కారు ఢీ కొని వ్యక్తి మృతి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కారు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని ఎన్ హెచ్ 71 జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పట్టణంలోని ఏటిగట్టు కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు(35) మందబయలు సమీపంలోని ఇటుక బట్టీలలో పనిచేస్తుని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో తిరుపతి వైపు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న కారు వేగంగా వచ్చి ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఆదిలక్ష్మి తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్ట్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గురైన కారును బూదనం టోల్‌ప్లాజా వద్ద గుర్తించినట్లు సమాచారం.



# గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

(మొదటిపేజీ తరువాయి)

లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మిథున లగ్నంలో గోవింద రాజస్వామి వారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఎన్ని దానాలు చేసినా ధ్వజా రోహణకార్యంలో గరుడారోహణం చేసిన పుణ్యం తో సాటిరాదని పురాణాలు చెబుతున్నాయి. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవా లకు ఆహ్వానించడం దీని లక్ష్యం. సమాజ శ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుంది.

**బ్రహ్మోత్సవాలకు టిటిడి ఏర్పాట్లు**

గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల ను అంగరంగ వైభవంగా టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. మూలవిరాట్‌తో పాటు వాహనసేవల





ను భక్తులు సంతృప్తిగా దర్శించుకునేందుకు వీలు గా విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. ప్రధానంగా జూన్ 6న గరుడవాహనం, జూన్ 09న రథోత్స వం, జూన్ 10న చక్రస్నానం జరుగను న్నాయి. వాహనసేవల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులతో సమన్వయం చేసుకునేలా చర్యలు చేపట్టారు. వాహనసేవలను భక్తులు తిలకించేందుకు వీలుగా రైల్వేస్టేషన్, విష్ణు నివాసం, గోవిందరాజస్వామి పుష్కరిణి ప్రాంతా ల్లో డిజిటల్ స్క్రీన్లు(ఎల్ఇడి)లు ఏర్పాటు చేశారు. ఆలయం, పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. భక్తు లకు అన్నప్రసాదాలు, వాహనసేవల్లో మజ్జిగ, తాగు నీరు పంపిణీకి ఏర్పాట్లు చేశారు. హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వాహనసేవల ముందు ఆకట్టుకునేలా నిపుణులైన కళాకారుల తో భజనలు, కోలాటాలు, ఇతర సాంస్క తిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో మొదటిరోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటలవరకు కల్యాణమండపంలో స్నపన తిరుమంజ నం వేడుకగా జరుగ నుంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలు రకాల పండ్లరసాలతో స్వామి, అమ్మ వార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేస్తారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి 7గంటలకు పెద్దశేష వాహన సేవ జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు రాత్రి 7 గంటల నుండి 9గంటల వరకు పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు.

**పెద్ద శేష వాహనం విశిష్టత...** పెద్ద శేషుడు ఏడు కొండలకు, ఏడులోకాలకు సంకేతంగా ఏడు పడ గలు ఆదిశేషుడు వాహనరూపంలో గోవిందరాజ స్వామిని స్తుతిస్తూ, స్వామికి మంచం, పరుపు, ఛత్రం మూడూ తానై శేషశాయి అనే పేరును సార్థకం చేస్తున్నాడు. శ్రీవారికి విశ్రాంతికీ, సుఖ నిద్రకూ కారణమవుతున్నాడు. తనను, శేషుణ్ణి దర్శించే భక్తుల్ని కాపాడుతానని, మీరందరూ శేషుని వలే నాకు నిత్యసేవకులుగా ఉండి సత్ఫలాలు పొందాలని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు ప్రబోధిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈఓ వీఆర్.శాంతి, ఏఈవో కె.ముని కృష్ణారెడ్డి, శ్రీవారి సేవకులు ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో మానవ విలువలను పెంపొందించే వినూత్న కార్యక్రమం సద్గమయ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్తుకు పునాదులైన విద్యార్థులలో హిందూ సనాతన ధర్మం బోధించి నైతిక విలువలను పెంపొందించే లక్ష్యంతో టీటీడీ త్వరలో సద్గమయ అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టనుంది. తిరుపతి లోని టీటీడీ పరిపాలనా భవనంలోనిసమావేశ మందిరంలో టీటీడీ జేఈఓ వీం బ్రహ్మం సోమవారం ఈ కార్యక్రమంపై అధికారులతో సమీక్షా నిర్వహించారు. విద్యార్థులలో సహనం, సానుభూతి, నిజాయితీ, కరుణ, విశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ వంటి అంశాలను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొం దించాలని సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే అంశాలను శిక్షణ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన ఆదేశించారు. ముందుగా హెచ్‌డిపిపీ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం ప్రధాన అంశాలను వివరించారు. విద్యార్థులలో నైతికత, వ్యక్తిత్వ వికాసం, సామాజిక సేవ, నైపుణ్యాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల ప్రేమ- ఆప్యాయత- కృతజ్ఞత, కరుణ, సమగ్రతలను పెంపొందించడం ద్వారా విద్యార్థులను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం మొదటగా టిటిడి పాఠశాలల విద్యార్థులతో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆల్ ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి రాజ గోపాల్, ఎస్ ఈ మనోహరం, డిఈవో వెంకట సునీల్, వీజీవో సదా లక్ష్మి, సిఎంవో డాక్టర్ నర్మద, అదనపు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునీల్, డిఈ ఎలక్ట్రికల్ సరస్వతి, ఎస్వీబీసీ ఓఎస్డీ పద్మావతి పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి జీవిత శ్రేయస్సుకు యోగాతోనే సమగ్ర మార్గం

(మొదటిపేజీ తరువాయి)

రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ప్రతిరోజు ఒక అరగంట వారి వారి రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చునని తెలిపారు.జూన్ 21వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల మంది యోగా శిక్షకులు ఉన్నారని, సమయం దొరికినప్పుడు ప్రతి ఒక్కరూ యోగ చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ యోగ యొక్క ప్రాధాన్యత తెలుసుకునేందుకు ప్రభుత్వం



వారు నెల రోజులు (మే 21 నుండి జూన్ 21 వరకు) గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో యోగ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సోమవారం పులిగుండు వద్ద చేపట్టిన యోగ కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషం గా ఉందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల లోపు ఎండలో ఉండడం ద్వారా డి విటమిన్ అందుతుందని, కూరగాయలు వంటి ఆహారం తీసుకోవడం, స్వచ్ఛమైన గాలి పీల్చడం వంటి అలవాట్లతో యోగాని కూడా చేర్చుకుంటే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యోగా గురువులు యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను ఆసక్తిగా వింటూ అధికారులు యువత మహిళలు ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి గౌరీ, డిఆర్‌డిఏ పిడి తులసి, డిఎస్డిఓ బాలాజీ, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ శ్రావణ్ కుమార్,మహిళల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, డ్వాక్రా సంఘ మహిళలు ఎస్.వి.సెట్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు, పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 వినతులు : కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 23 వినతు లు వచ్చాయని కమిషనర్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు.





సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక కార్య క్రమం నిర్వహిం చారు. ఫోన్‌ద్వారా నలుగురు తమ సమస్యలు తెలుప గా, 19 మంది నేరుగా వచ్చి విన తులు సమర్పించారు. బక్రీద్‌కు ఈద్గా మైదానంలో ఏర్పాట్లు చేయాలని కార్పొరేటర్ ఎస్.కి.బాబు కోరారు. కాగా ఎస్.ఎల్.వి.నగర్ నందు అక్రమ నిర్మాణాలు అరికట్టాలని, 6,7 వార్డుల్లో మెప్మా సంఘాలు జరిపేందుకు గదులు కేటాయించాలని, కె.బి.లే ఔట్ నందు ఆకతాయిల ఆగడాలు అరికట్టాలని, యు డి ఎస్ ఓవర్ ఫ్లో అరికట్టాలని, టిడిఆర్ ఇప్పించాలని, ఎమ్మార్ పల్లి 80 అడుగుల రోడ్డులో రోడ్డుపై వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించా లని, గ్రీన్ పార్క్ అపార్ట్మెంట్ వద్ద రోడ్డుపై వాహనాలు ఆపుతున్నారని, ఉప్పంగి హరిజనవాడలో ఆక్రమణలు అరికట్టాలని కోరారన్నారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## ఆగమ సలహాదారునికి  అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానముల యొక్క వైఖానస ఆగమ సలహాదారులు గా వేంకటేశ్వర వేద విద్యాలయ వైఖానస విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ పరాశరం భావనారాయణ చార్యులుని తితిదే నియమించిన సందర్భంగా యూనివర్సిటీ కులసచివులు డా:పి. భాస్కరుడు సన్మానించి శుభాభినందనలు తెలియచేసారు.

## శ్రీకాళహస్తి పట్టణ బార్లు రెస్టారెంట్లు, డాబాలు నియమ నిబంధనలు పాటించాలి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వి హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఉత్తర్వులు మేరకు శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కె నరసింహమూర్తి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి పట్టణం బార్. అండ్ రెస్టారెంట్. డాబాలకు లకు సంబంధించిన యజమానులు. మేనేజర్లను  మీటింగ్ నిర్వహించడం  జరిగింది. ఈ సందర్భంగా  వారు పాటించవలసిన నియమ నిబంధనలు గురించి వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం సీఐ డి గోపి. వారి సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

### - ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బండారుపల్లి మునికృష్ణ రెడ్డి  డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపి పార్టీని మరింత బలోపేతం చేసి. బియ్యపు మధుసూదన్ రెడ్డినీ ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. వైయస్సార్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి పనిచేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి. ఏర్పేడు మండల యువత నాయకులు. వినోద్ రెడ్డి. సత్యవేడు వైసీపీ నాయకులు. పురంధర్ పాల్గొన్నారు.



## సిసిహెచ్ వంట వారికి శిక్షణ, వంటల పోటీల కార్యక్రమం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**  మండలంలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సి సి హెచ్ (వంట వారు) లకు ఒక్కరోజు శిక్షణా, వంటల పోటీల నిర్వహణ కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ , విసి టాటా ట్రస్ట్  అమరావతి  పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహించడం జరుగుతోంది. పిల్లలకి ప్రతిరోజు పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టిక ఆహారం అందించడం మన అందరి బాధ్యత అని తెలియజేసి వంటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె భాస్కర్ బాబు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం పరిశుభ్రమైన,న్యూట్రిషన్ భోజనం పిల్లలకు అందించాలని ఈ కార్యక్రమంలో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా చూడాలని అలా ఏదైనా జరిగితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.



## టిడిపి మండలాధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చే పశువుల దానా పంపిణీ

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చే స్థానిక పశువైద్యశాల వద్ద పశు వుల దానాలు పంపిణీ చేశారు. పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం దానాలు పంపిణీ చేస్తుందని రైతులు 50 శాతం సబ్సిడీతో రూ 555లు చెల్లించి దానాలు తీసుకుని వెళ్ళవచ్చును అన్నారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పవన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్ర బాబు నాయుడు గిరిరాజు సుబ్రహ్మణ్యం రాజు సిబ్బంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

